ప్రజాశక్తి

సోమవారం 23 జనవరి 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

బావి నుండి వెలికి తీసిన చిన్నారి మృతదేహాన్ని చూసి విలపిస్తున్న తండ్రి

అదృశ్యమైన చిన్నారి అనుమానాస్పద స్థితిలో మృతి

వార్త మెయిన్‌లో

చిన్నారి మృతదేహం లభ్యమైన బావి

వెంటాడుతున్న వ్యాధులు

- దగ్గు, జలుబు, అలర్జీతో ఇబ్బందులు
- పెరిగిన శ్వాసకోస సమస్యలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

శీతాకాలం తీవ్రత వల్ల గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ప్రజలను పలు రకాల వ్యాధులు వెంటాడుతున్నాయి. ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరాలు, వైరల్ ఇన్‌ఫెక్షన్లతోపాటు శ్వాసకోశ వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఎక్కువ మంది ఈ వ్యాధుల బారిన పడుతున్నారు. దగ్గు సమస్య వస్తే దాదాపు నెల పాటు వేధిస్తోందని పలువురు వాపోతున్నారు. వీటితో పాటు ఎలర్జి సమస్యలు కూడా వెంటాడుతున్నాయి. చలి కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులతో పాఠశాలలో పిల్లల హాజరుశాతం తగ్గుతోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రధానంగా దగ్గు, జలబు, ఆస్తమా (బ్రొంకైటిస్) సమస్యలు ఎక్కువ మందిలో కన్పిస్తున్నాయి. ఈ సమస్యలతో ఆస్పత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి.

పల్నాడు ప్రాంతంలోని వ్యవసాయ కార్మికులు, సిమెంటు, సున్నం కార్మికులు అలర్జీతో ఆస్తమా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా మాచర్ల, గురజాల నియోజకవర్గంలో ఈ తరహా వ్యాధులతో బాధపడేవారు ఎక్కువగా ఉన్నారు. గుంటూరులోని వివిధ ఆస్పత్రుల్లో శ్వాస కోశ సంబంధ సమస్యలతో ఆస్పత్రులకు వచ్చేవారి సంఖ్య ఎక్కువగా ఉందని నూమోనియా వైద్యులు తెలిపారు. జ్వరాలు, జలుబు, ముక్కుకారడం, గొంతు నొప్పి, అలర్జీలతో మహిళలు ఎక్కువగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. చర్మ సంబంధమైన వ్యాధులు కూడా వెంటాడుతున్నాయి. చర్మంపై దుద్దుర్లు రావడం, చర్మం పొడిబారడం, దురద, కాళ్లు పగలడం, తదితర అలర్జీ సమస్యలు మహిళలు, పురుషుల్లో కూడా ఎక్కువగా ఉంటున్నాయి. ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతూ చాలా మంది ఉదయాన్ని వేడినీరు తాగడం, ఆవిరి పెట్టుకోవడం వంటి చిట్కాలను పాటిస్తూ స్వల్పంగా ఉపశమనం పెందుతున్నా సమస్య తీవ్రత పెరిగిన తరువాత ఆస్పత్రులకు వెళ్తున్నారు.

శీతాకాలంలో మంచు, చలి గాలుల వల్ల శ్వాస కోశ వ్యాధులు ఎక్కువగా రావడం, గొంతులో

2లో

డాక్టర్ అలైద గువేరా, ప్రొఫెసర్ ఎస్తిఫినా గువేరా

నేడు క్యూబా సంఘీభావ సభ

ముఖ్యఅతిథులుగా చేగువేరా కుమార్తె డాక్టర్ అలైద గువేరా, మనుమరాలు ప్రొఫెసర్ ఎస్తిఫినా గువేరా రాక

ప్రజాశక్తి - విజయవాడ

విశ్వవ్యాప్తంగా విప్లవోద్యమాలకు నిరంతర స్ఫూర్తి చేగువేరా. ఆయన కుమార్తె, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ అలైదా గువేరా, చేగువేరా మనుమరాలు ప్రొఫెసర్ ఎస్తిఫినా గువేరా సోమవారం విజయవాడకు రానున్నారు. సోమవారం సాయంత్రం ఐదు గుంటలకు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆడిటోరియంలో జరిగే క్యూబా సంఘీభావ సభలో వారు ముఖ్య అతిథులుగా ప్రసంగించనున్నారని నిర్వాహకులు తెలిపారు. వారి ప్రయాణ షెడ్యూల్‌లో వచ్చిన మార్పుల కారణంగా సభ సాయంత్రం 5 గంటలకు కచ్చితంగా ప్రారంభమై ఏడు గంటలకు ముగియనుందని తెలిపారు. సరిగ్గా 35 ఏళ్ల క్రితం ఆమె విజయవాడ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. 1987లో విజయవాడలో జరిగిన సామ్రాజ్య వాద వ్యతిరేక సభలో ఆమె మాట్లాడారు.

ఆస్పత్రికి తీసుకెళ్తే రూ.5 వేలిస్తాం

- క్షతగాత్రులను తరలించే వారికి ప్రోత్సాహకాలు
- ప్రమాదాల నివారణకు చర్యలు
- రేపటి వరకు రహదారి భద్రతా వారోత్సవాలు
- ప్రజాశక్తితో రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ షేక్ కరీం

8లో

పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కుసుమకుమారి

తుళ్లూరులో రాస్తారోకో చేస్తున్న కెవిపిఎస్, దళిత, గిరిజన సంఘాలు

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

వార్త మెయిన్‌లో

సబ్‌ప్లాన్ శాశ్వత చట్టం కోసం రాస్తారోకో

ప్రజాశక్తి - తుళ్లూరు, తాడేపల్లి రూరల్

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా కొనసాగించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు రాజధాని ప్రాంతమైన తుళ్లూరులోని లైబ్రెరీ సెంటర్‌లో కెవిపిఎస్, అమరావతి దళిత జెఎసి, అంబేద్కర్ యువజన సంఘాలు ఆదివారం రాస్తారోకో చేయగా, ఎంటిఎంపి పరిధిలోని గుండిమెడలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గుండిమెడలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, తుళ్లూరులో కెవిపిఎస్ రాజధాని డివిజన్ కార్యదర్శి జె.నవీన్‌ప్రకాష్, ఫోరం ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు పి.చంద్రమోహన్, సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు, అమరావతి జెఎసి నాయకులు ఎం.నాగేశ్వరావు మాట్లాడారు. 2013కు ముందు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ కాలనీలో అభివృద్ధికి నోచక

గుండిమెడలో కెవిపిఎస్ నిరసన

కునారిల్లుతుంటే కెవిపిఎస్, ఇతర దళిత, గిరిజన సంఘాలు, వామపక్షాలు ఐక్యంగా బహుముఖ రూపాల్లో ఉద్యమించాయని, దీని ఫలితంగా సబ్‌ప్లాన్ చట్టం వచ్చిందని చెప్పారు. ఈ చట్టం వల్ల ఎస్సీ, ఎస్టీ కాలనీలకు కొంతవరకైనా మౌలిక వసతులు ఒనగూరాయని, ఈనెల 23తో చట్టం కాల పరిమితి ముగియనుందని తెలిపారు. ఈ చట్టమే లేకపోతే ఆయా కాలనీల్లో మళ్లీ చీకట్లు అలుముకుంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈచట్టం శాశ్వత అమలుకు రాష్ట్ర

2లో

3లో

గుంటూరులో పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న ఐజి, ఎస్పీ

సజావుగా కానిస్టేబుల్ పరీక్షలు

6లో

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

ఒంగోలు జాతి ఎడ్ల పందేలు ప్రారంభం

వెంటాడుతున్న వ్యాధులు

(మొదటి పేజీ తరువాయి)

అలర్జి వల్ల నొప్పి, ఇతర ఇన్‌ఫెక్షన్లతో చాలా మంది దగ్గుమందుల వినియోగం పెరిగింది. యాంటి బయోటిక్స్ కూడా ఎక్కువగా వాడుతున్నారు. ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, ఉదయాన్నే కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, పొలం పనులకు వెళ్లే వ్యవసాయ కార్మికులు చలి గాలుల బారిన పడుతున్నారు. పది రోజులుగా రాత్రి వేళ చలి తీవ్రత తగ్గినా వేకువజామున చలి తీవ్రత, మంచు, చలిగాలులు కొనసాగుతున్నాయి. దీంతో దగ్గు, జలుబు, వైరల్ జ్వరాలు, శ్వాసకోస సంబంధ వ్యాధులు కొనసాగుతున్నాయి.

జాగ్రత్తలు పాటించాలి : డాక్టర్ మండవ శ్రీనివాసరావు

చలి కాలంలో బయట తిరిగే వారు మాస్కులు, మఫలర్లు, స్వెట్టర్లు తప్పని సరిగా ధరించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ మండవ శ్రీనివాసరావు సూచించారు. పెద్ద వారు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్యులను సంప్రదించకుండా యాంటిబయోటిక్స్ వాడకూడదని సూచించారు.

సబ్‌ప్లాన్ శాశ్వత చట్టం కోసం రాస్తారోకో

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఆర్డినేన్స్‌ను జారీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో దారిమళ్లించిన సబ్‌ప్లాన్ నిధులను తిరిగి జమ చేసి ఎస్సీ, ఎస్టీ కాలనీల అభ్యున్నతికి ఖర్చు చేయాలని కోరారు. ఇదే విషయాన్ని ఇటీవల కోర్టు చెప్పిందని గుర్తు చేశారు. ఈసారి చట్టంలో నిధుల దారి మళ్లింపునకు వీల్లేకుండా నిబంధనలు రూపొందించాలన్నారు. సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

గుండిమెడ నిరసనలో కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.కిషోర్‌బాబు, నాయకులు పి.కృష్ణ, జె.రాంబాబు, డి.అజయ్‌కుమార్, గంగయ్య, బుజ్జి, సాంబయ్య, తుళ్లూరు రాస్తారోకోలో సిఐటియు నాయకులు పి.బాబురావు, గిరిజన సంఘం నాయకులు కె.ఆంజనేయులు, కెవిపిఎస్ నాయకులు కె.శేషయ్య, జి.కృష్ణ, పి.వెంకటేశ్వర్లు, జె.రమేష్, ఎం.దాసు, కె.వెంకటేశ్వర్లు, ఆనంద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

సబ్ ప్లాన్ చట్టాన్ని మరో పదేళ్లు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తేవడం హర్షణీయమని, అయితే శాశ్వతంగా అమలు చేసేలా అసెంబ్లీ సమావేశాల్లో చట్టం చేయాలని కెవిపిఎస్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

30న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తాడేపల్లి

ఈనెల 30 వ తేదీన విజయవాడ రాఘవయ్య పార్క్ వద్ద ఉన్న మాకినేని బసవ పునయ్య విజ్ఞాన కేంద్రంలో చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న' రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రజక వృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు బొజ్జ సుబ్బారావు , పాగోలు శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్లో చేతివృత్తిదారుల అభివృద్ధి- సంక్షేమం నిమిత్తం కేటాయించిన నిధులను వారి అబివృద్ధి సంక్షేమానికి ఖర్చు పెట్టాలని కోరుతూ తాడేపల్లిలోని వివిధ అపార్ట్మెంట్ల వద్ద రాష్ట్ర సదస్సు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతివృత్తిదారులకు సబ్సిడీతో కూడిన రుణ సౌకర్యం కల్పించాలని, రజక వృత్తి దారుల పై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, అత్యాచారాల ,నివారణ కొరకు కొరకు రాష్ట్ర ప్రభుత్వం """రజకుల సామాజిక రక్షణ చట్టం""" వెంటనే ఏర్పాటు చేయాలని తదితర సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వహించే సదస్సులో రజక వృత్తి దారులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

చేనేతకు బడ్జెట్‌లో రూ.10వేల కోట్లు కేటాయించాలి

నూతన కమిటీకి అభినందనలు తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వం 2023-24 బడ్జెట్‌లో చేనేత రంగానికి కనీసం రూ.10వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరిగే సమయంలో ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద చేనేతల జాతీయ ధర్నాను నిర్వహించాలని చేనేత కార్మిక సంఘాలు తీర్మానించాయి. ఈ మేరకు ఆదివారం గుంటూరులోని ప్రగడ కోటయ్య భవన్‌లో చేనేత కార్మిక సంఘాల ప్రతినిధుల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం 2023-24 వార్షిక బడ్జెట్‌లో కనీసం రూ.2వేల కోట్లు చేనేత రంగానికి కేటాయించాలని తీర్మానాలు ఆమోదించారు. నేతన్న నేస్తం పథకాన్ని షెడ్డు కార్మికులకూ, చేనేత ఉపవృత్తుల కార్మిలకూ వర్తింప చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వనున్నట్లు నాయకులు తెలిపారు. చేనేత డిమాండ్లపై ప్రాంతాల వారీగా అనంతపురం, నెల్లూరు, రాజమండ్రి, విశాఖ నగరాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, చివర్లో విజయవాడలో చేనేతల సమీకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆమోదించారు. రౌండ్‌టేబుల్ సమావేశానికి హైకోర్టు న్యాయవాది వై.కె సమన్వకర్తగా వ్యవహరించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణయ్య, చేనేత నాయకులు దామర్ల శ్రీకృష్ణ, పిల్లల మర్రి బాలకృష్ణ, జింకా చలపతి, పి.నాగేశ్వరరావు, గోలి వెంకటేశ్వరరావు, కస్తూరి వెంకటేశ్వర్లు, రామనాథం పూర్ణచంద్రరావు, కన్న మాస్టారు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వై.కె.కన్వీనర్‌గా మరో నలుగురు కో -కన్వీనర్లు, 15 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రానికి దారి ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

నంది వెలుగు రోడ్డులో, బస్టాండ్ వెనుకవైపున అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద గల ప్రహరీ గోడ తొలగించి, అర్బన్ హెల్త్ సెంటర్‌కు రహదారి ఏర్పాటు చేయాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక కార్యలయంలో మేయర్ మాట్లాడుతూ బస్టాండ్ వెనుకవైపు నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రానికి రహదారి లేకుండా కొందరు షాపులు నిర్మిస్తున్నారని, కావున రహదారికి అడ్డుగా ఉన్న ప్రహరీ గోడను తొలగించి రహదారి ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. షాపులు నిర్మించుకునే వారు వారికి కేటాయించిన స్థలంలోనే షాపులను నిర్మించుకోవాలని అర్బన్ హెల్త్‌సెంటర్‌కు సంబంధించిన స్థలంలోకి

అధికారులతో మాట్లాడుతున్న మేయర్

ప్రవేశించకూడదని తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, కార్పొరేటర్లు ఇర్రి ధనలక్ష్మి సాయి, షేక్ మహమూద్, పోలవరపు జ్యోతి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రారిశ్రామిక రంగంలో భారత్‌కు ఉజ్వల భవిష్యత్తు

ఎంపి గల్లా జయదేవ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పారిశ్రామిక రంగంలో భారత్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉందని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ అన్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశాల్లో తాను పాల్గొన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని శక్తివంతంగా నిలిపేందుకు దావోస్ వేదికగా చక్కటి ఫలితాలు సాధించిందన్నారు. విఖ్యాత సంస్థల ప్రతినిధులు,ప్రముఖ పారిశ్రామికవేత్తలతో తాను పాల్గొన్నట్లు తెలిపారు. అంతే కాకుండ అనేక రౌండ్ టేబుల్‌లు, ప్యానెల్ చర్చలు, ,విధాన సమావేశాలలో పాల్గొన్నారు. భారతదేశం మరిన్ని పెట్టుబడులను ఆకర్షించగల మార్గాల గురించి గల్లా చర్చించారు. కేంద్ర మంత్రులు స్మృతి ఇరానీ, అశ్విని వైష్ణవ్, ఆర్‌కే సింగ్ డాక్టర్ మన్సుఖ్ మాండవియాతో భారతదేశాన్ని స్వావలంబనగా మార్చడంపై ఆలోచనలను పరస్పరం పంచుకున్నారు .అజర్ బైజాన్ ఆర్థిక మంత్రితోనూ, అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్ర గవర్నర్‌తోనూ సమావేశమయ్యారు. వోల్వో, సీమెన్స్, ష్నీడర్, సోనీ, హిటాచీ, పెట్రోనాస్ మొదలైన వివిధ కంపెనీల ప్రపంచ అధిపతులను కూడా గల్లా కలిశారు. తాను దావోస్‌కు హాజరు కావడం ఇది నాల్గవ సారి అని తెలిపారు.

మేనిఫెస్టో అమలుకే అధిక ప్రాధాన్యం

ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి భేటిలో ఎంపి ఆళ్ల అయోధ్యరామిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజలకు ఇచ్చిన హామీలను, రూపొందించిన మేనిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలుకు వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని రాజ్య సభ సభ్యులు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి చెప్పారు. ఆదివారం గుంటూరు నగరంలోని ఇన్నర్ రింగ్ రోడ్డులో ఒక ఫంక్షన్ హాలులో జరిగిన పత్తిపాడు నియోజకవర్గం వైసిపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఏకంగా ఎన్నికల మేనిఫెస్టోను వెబ్ సైట్ నుండే తొలగించిందని తెలిపారు. ఇప్పటికే 95 శాతం హామీలను అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలకు సమర్ధవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే గీటురాయిగా ఉన్నాయన్నారు.

మాట్లాడుతున్న ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి

ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను సచివాలయ కన్వీనర్లు, గ్రామ గృహ సారథులు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు బొప్పన భవ కుమార్ పాల్గొన్నారు.

మంత్రి తో మాట్లాడుతున్న మేయర్

మంత్రిని కలిసిన మేయర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థలో నెలకొన్న పలు సమస్యలపై మంత్రి ఆదిమూలపు సురేష్‌ను మేయర్ కావటి మనోహర్ నాయుడు ఆదివారం విజయవాడలో మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి చర్చించారు. గుంటూరు నగరాభివృద్ధిపై మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా యూజిడి పనులు, ఈ ఆటోల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు.

పొన్నూరులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

రాష్ట్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని పాత పొన్నూరులో మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ నాయకత్వంలో జరిగింది. వార్డులో ప్రజలను కలుసుకొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాల కరపత్రాలను చూపిస్తూ ప్రజల అభిప్రాయం తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పొన్నూరు మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సహకారంతో నీటి ట్యాంకర్ల దగ్గర నుండి వాటర్ ట్యాంకులు బిల్లులు తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు అయ్యారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సుందరయ్య నగర్‌లో వైద్య శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

పెదకాకాని మండల కేంద్రంలోని సుందరయ్య నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం శ్రీ స్వస్తిక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ రకాల రోగులను పరిశీలించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు బి శ్రీనివాసరావు, జి పుష్ప, ఏ శివశంకర్, లంక వంశీ ధర్, కే ఇందిరా ప్రియదర్శిని, సిఐటియు నాయకులు నన్నపనేని శివాజీ పాల్గొన్నారు.

ఆశాల జాబ్‌చార్ట్ పై గందర గోళం

ప్రజాశక్తి- ప్రత్తిపాడు

ఆశా వర్కర్ల జాబ్ చార్ట్ పై గందర గోళ పరిస్తితి నెలకొంది. గ్రామంలోని ప్రభుత్వం చేపట్టే సర్వేలు మొత్తం ఆశా వర్కర్లు తిరిగి చేయాల్సి ఉండగా మండల నోడల్ అదికారులు సర్వేలతో పాటు సభ్ సెంటర్‌లో కూడా ఉండాల్సిందేనని వారిపై హుకుం జారి చేస్తున్నారు. కొంత మంది ఆశాలు సభ్ సెంటర్‌లకు రాని వారికి ఆశాలకు ఆయన ఫొన్ చేసి ఎందుకు రారు మీరు సభ్ సెంటర్స్‌కు అని ప్రశ్నిస్తున్నారు. మా ఉన్నత అదికారులు మీ సాలరి ఆపమంటున్నారని, మీరు వస్తారా లేదా అని ఆశాలను అడుగగా వారు ఎమో మేము వర్క్ చేయకపోతే జీతం ఆపాలి కాని సభ్ సెంటర్‌కి రాక పొతే జీతం ఏలా ఆపుతారు అని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల నోడల్ అదికారి మాత్రం కేవలం యునియన్ లీడర్లుగా ఉన్న వారిపై మాత్రమే ఇలా ఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రశ్నలు తలేతుత్తున్నాయి. జిల్లా ఉన్నతాధికార్లు స్పందించి ఆశాల జాబ్ చార్ట్ తెలిపితే సమస్యలు పోతాయని వారు తెలుపుతున్నారు.

సజావుగా కానిస్టేబుల్ పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలో కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షల నిర్వహణ తీరును డిఐజి త్రివిక్రమ వర్మ పర్యవేక్షణలో గుంటూరు, పల్నాడు జిల్లాల ఎస్పీలు ఆరీఫ్ హఫీజ్, రవిశంకర్‌రెడ్డి పరిశీలించారు. గుంటూరులోని ఎసి కళాశాల, టిజెపిఎస్ కళాశాలలో కేంద్రాన్ని ఎస్పీతో కలిసి డిఐజి త్రివిక్రమవర్మ సందర్శించారు. మొత్తం 45 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుంటూరు రేంజిలో 30916 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా దాదాపు 29 వేల మంది హాజరైనట్లు తెలిసింది. నంబూరు వివిఐటి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల, కళ్లం హరినాధ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎస్పి పర్యటించారు. పరీక్ష ముగిసే వరకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. మాల్ ప్రాక్టీస్ వంటివి జరుగకుండా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను పోలీస్‌లు క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రాలలోకి పంపించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సిఐ, ఎస్సైలను బందోబస్తు అధికారులుగా నియమించారు, వీరితో రూట్ మొబైల్ టీంలు ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు బ్లూ కోట్స్ సిబ్బంది వాటిని డిఎస్పీలు పర్యవేక్షణ చేశారు. అభ్యర్థులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక సిబ్బందితో రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్దీకరించారు.

నరసరావుపేటలో ఎస్పీ పరిశీలన

పల్నాడు జిల్లాలో 939 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట పరిధిలో 18, సత్తెనపల్లిలోని ఒక పరీక్ష కేంద్రంలో 11088 మంది పరీక్షకు హాజరవ్వాల్సి ఉండగా 10149 మంది హాజరయ్యారని, 939 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తెలిపారు. వచ్చినవారంతా పరీక్ష కేంద్రానికి సకాలంలో హాజరయ్యారని, నిర్ణీత సమయం దాటిన తర్వాత ఎవరూ రాలేదని చెప్పారు. నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజ్, నరసరావుపేట ఫార్మసీ కాలేజ్, నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీల్లో కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద నరసరావుపేట డీఎస్పీ విజయభాస్కరరావు, ఎస్‌బి సీఐ ప్రభాకర్, రూరల్ సీఐ భక్తవత్సలరెడ్డి, వినుకొండ సిఐ అశోక్‌కుమార్ బందోబస్తును పర్యవేక్షించారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని కంటెపూడి నలంద ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్రాన్ని పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ బిందుమాధవ్ తనిఖీ చేశారు. 776 మంది అభ్యర్థులకు గాను 662 మంది హాజరయ్యారు. 114 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. సత్తెనపల్లి డీఎస్పీ బి.ఆదినారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

సత్తెనపల్లి మండలం కంటెపూడిలో తనిఖీలు

బావిలో దూకి మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. సత్తెనపల్లి మండలం గోరంట్ల గ్రామానికి చెందిన మాగుంట శివలక్ష్మి (32) వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో శివలక్ష్మి, భర్త సుబ్బారావుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలో శివలక్ష్మి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకున్నారు మతదేహాన్ని వెలికితీసేందుకు చర్యలు చేపట్టారు. శివలక్ష్మి, సుబ్బారావులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-ఈపూరు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సం ఘటన అనంతపురం-అమ రావతి జాతీయ ప్రధాన రహదారిపై బోడేశంభునివారి పాలెం సమీపంలో ఆదివారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం శావల్యపురం మండలం గుర్రం వారిపాలెం గ్రామానికి చెందిన గుర్రం ఏడుకొండలు ద్విచక్ర వాహనంపై వినుకొండ నుండి స్వగ్రామానికి వెళ్తుండగా జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ఏర్పాటుచేసిన ఇనుప డ్రమ్ములను వేగంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయా లయ్యాయి. క్షతగాత్రునిచికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ విప్పర్ల వెంకటరావు తెలిపారు.

రైస్ మిల్లు యజమానిపై అట్రాసిటీ కేసు

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

రైస్ మిల్లు యజమాని పై పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.సత్తెనపల్లి మండలం రామకష్ణాపురం సమీపంలో ఉన్న రైస్ మిల్లు లో సత్తెనపల్లి పట్టణంలోని 30వార్డుకు చెందిన మల్లవరపు అరుణ కప పనిచేస్తుంది.మిల్లు యజమాని తల్లం సతీష్ సక్రమంగా పనిచేయలేదనే కారణంతో కులం పేరుతో చూపించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది.పోలీసులు పట్టించుకోలేదని ఆరోపిస్తూ శనివారం రాత్రి తాలుకా సెంటర్లో వున్న సెల్ టవర్ ఎక్కారు. భర్త మల్లవరపు జోజీ అరుణ కప ముగ్గురు పిల్లలతో సెల్ టవర్ ఎక్కారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో టవర్ దిగారు. ఈ నేపథ్యంలో మిల్లు యజమాని సతీష్ పై అట్రాసిటీ కేసు నమోదు చేశారు

ప్రత్యామ్నాయం చూపకుండా
సిఆర్‌డిఎ నోటీసులు తగదు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మండల పరిధిలోని కురగల్లు గ్రామంలోని గంగానమ్మ చెరువు పరిధిలో 40 ఏళ్లుగా నివాసముంటున్న నిరుపేదల ఇల్లు తొలగిస్తామంటూ సిఆర్‌డిఏ నోటీసులు ఇవ్వడం తగదని, బాధితులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్నతిరుపతయ్య అన్నారు. ఆదివారం కురగల్లులో సిపిఐ ఆధ్వర్యంలో గంగానమ్మ చెరువు నివాసులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య, మాట్లాడుతూ బాధితులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా ఖాళీ చేయాలంటూ నోటీసులు ఇవ్వడం పట్ల సిఆర్‌డిఏ అధికారులపై మండిపడ్డారు. గతంలో కూడా ఇదే విధంగా సిఆర్‌డిఏ అధికారులు నోటీసులు ఇవ్వడంతో సిపిఐ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి భారీ ఎత్తున ఆందోళన చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల జీవితాలతో రాజకీయం చేస్తున్నట్లు కనిపిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే గంగానమ్మ చెరువు వాసులకు, సిఆర్‌డిఏ అధికారులు ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిపిఐ సిద్ధమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, ఆర్దల వెంకట్రామయ్య, శ్రీనివాసరావు, తోటా వెంకటరామయ్య, గోవిందులు, ఆళ్ళ గోపి, సూర్య నారాయణ, పాల్గొన్నారు.

వార్డెన్ భర్త పై పోక్సో కేసు

ప్రజాశక్తి-దుగ్గిరాల

స్థానిక బాలికల హాస్టల్ వార్డెన్ భర్త పై పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసు నమోదు అయినది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 20వ తేదీ శుక్రవారం 10వ తరగతి చదువుతున్న బాలికపై వార్డెన్ భర్త రావిపాటి పవన్ కుమార్ అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు ఈ విషయం తెలుపగా, ఆదివారం దుగ్గిరాల పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఎ.శ్రీనివాసరెడ్డి బాలిక నుండి వాంగ్మూలం తీసుకొని కేసు నమోదు చేశారు.

డిఎస్ఆర్ ట్రస్ట్ వైద్యశిబిరం

ప్రజాశక్తి- మంగళగిరి

మంగళగిరి నగరంలోని దామర్ల శివ రామకృష్ణ , రామసీతమ్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రాజీవ్ గృహకల్ప రామాలయం వద్ద ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ట్రస్టు ప్రతినిధులు దామర్ల శివరావకృష్ణ, విజయవాడ ప్రాంతీయ పాస్ పోర్టు కార్యాలయ అధికారి డీఎస్ఎస్ శ్రీనివాసరావు, వెనిగళ్ల శివప్రసాద్, మాచర్ల భానుప్రసాద్, ఊట్ల సత్యనారాయణ, దామర్ల శోభన్ బాబు వైద్యశిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ వైద్య శిబిరంలో వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి ప్రముఖ వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందించారు. కంటి వైద్య నిపుణులు కొల్లి నాగేశ్వరరావు, జనరల్, మూత్ర పిండాల వైద్యనిపుణులు ఎండీ అస్లాం, ఎముకలు, కీళ్ళు జాయింట్ నిపుణులు జాన్ షాహీద్, చెవి ముక్కు వైద్యనిపుణులు బి బాలసుబ్రహ్మణ్యం, దంత వైద్యనిపుణులు చింతక్రింది చక్రవర్తి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి రాజీవ్ గృహకల్ప, పరిసర ప్రాంతాల నుంచి 220 మంది హాజరై ఆయా వైద్యనిపుణులతో పరీక్షలు చేయించుకున్నారు. ట్రస్టు వారు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేయించుకున్న 40 మంది వరకు కళ్లజోళ్లు అవసరమవుతాయని, వీరికి కంప్యూటర్ ద్వారా మరోసారి కంటి పరీక్షలు నిర్వహిస్తామని ట్రస్ట్ ప్రతినిధి శ్రీనివాసరావు తెలిపారు.

సిఆర్‌పిల సమస్యల పరిష్కానికి కృషి

ప్రజాశక్తి-గుంటూరు: సమగ్ర శిక్షలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌ల జీతాల పెంపుదలకు కృషి చేస్తానని ఎపిజిఇఎఫ్ ఛైర్మన్ కాకర్ల వెంకట రామిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఉర్దూ బాలుర హైస్కూల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా సిఆర్‌పిల సమావేశం నిర్వహించారు. ఏపి సిఆర్‌పిడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఖాసిం వలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సిఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కోసం కృసి చేస్తానని, సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళతానని చెప్పారు .కార్యక్రమంలో ఎపిసిఆర్‌పిడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు గోవర్ధన్, ఏపిజిఇఎఫ్ రాష్ట్ర నాయకులు మురికిపూడి దేవపాల్, అలవల అరుణ్ భాస్కర్‌రెడ్డి, యస్.రామకృష్ణ, కోన దేవదాసు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-బెల్లంకొండ: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న గ్రామాల్లో పని చేస్తున్న నాయకులందరూ సమన్వయంతో పని చేయాలని తెలుగుదేశం పార్టీతో అంటగాగుతూ పార్టీని నిర్వేదం చేసే పనులు చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలకు వెనకాడ ప్రసక్తే లేదని పెదకూరపాడు నియోజ కవర్గ నాయకుల పులివర్తి రత్నబాబు స్పష్టం చేశారు. ఆదివారం బెల్లంకొండ మండలంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఆయన విలేకర్లతో మాట్లాడారు. అనేక సంక్షేమ పథకాలను ప్రజల వద్దకే చేరువేస్తున్నామని కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వైసిపికి నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారని వారిపై చర్యలకు వెనకాడే ప్రసక్తి లేదన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, గురజాల వారి కోర్టులో
EPNo- 44/2020/ IN OS No 100/2015

BETWEEN
పల్లె రామకృష్ణారెడ్డి DHR
మరియు
కొలుముల షేక్ నాగుల్ మీరా JDR.

TO,
కొలుముల షేక్ నాగుల్ మీరా S/o షైదా, C/o షేక్ లాలు,COOK,STBH రైల్వే స్టేషన్ వెనుక, ఒరవకట్ట, జండా చెట్టు వెనుక, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

పై నంబరు అమలు పిటీషన్ లో మీ జీతమును జప్తు చేయించమని కోరుచూ, మీకు ఉన్న అభ్యంతరములను తెలుపుటకు పైకోర్టు వారు పలు పర్యాయములు రూల్ 48 నోటీసు పంపించినను నీవు ఉద్దేశపూర్వకంగా సదరు నోటీసు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నీకు నోటీసు తెలుపమని కోర్టు వారి ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తెలియజేయడమైనది.

సదరు పై నంబరు EP, పైకోర్టు వారి ఎదుట ది:25-01-2023 తేదీన నీకు రూల్ 48 నోటీసు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. ఆరోజున నీవు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై నీకు గల అభ్యంతరములను తెలుపుకొనగలరు. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

ఇట్లు
గురజాల — **కనకం ఆదినారాయణ** MA.BL,
వాయిదా తేదీ: — **గురజాల**, DHR **తరపు అడ్వకేట్,**
25-01-2023 — **మొబైల్ నెంబర్:9885135746.**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పొన్నూరు
E.P. NO: 35/2014 in OS NO: 288/2007
Between :
గడ్డిపాటి తిరుపతయ్య (died) మరియు ఇతరులు
...DHR'S
V/S
1.పెద్ది మురళి మరియు ఇతరులు
R-2) పెద్ది పూర్ణమ్మ భర్త : late సుబ్బారావు, హిందువు, వయస్సు 60 సం॥లు, గృహిణి, కొండబాల వారి పాలెం పోస్టు, కాకుమాను మండలం, గుంటూరు జిల్లా.
R-2) పెద్ది పూర్ణమ్మ, భర్త : late సుబ్బారావు C/O దొప్పలపూడి సీతారామయ్య, చింతాయపాలెం పోస్టు, కర్లపాలెం మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు గల E.P లో మీరు రెండవ ప్రతివాది అయి ఉన్నారు మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ, మీరు ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి పంపు చున్నారు. కావున ది : 02-02-2023 తేదీన ఉదయం గం: 10-30 ని॥లకు మీరు స్వయంగా కానీ ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయిన సదరు పై E.P. లో మీ ఆక్షేపణలు తెలుపవలయును. అలా తెలుపు కోని యెడల సదరు E.P. ను పరిహారములను మీకు పరోక్షముగా వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా : 02/02/2023
పొన్నూరు.
23/01/2023
Y.V. RAMESH BABU.
Y. LAKSHMI
ADVOCATES
PONNUR -522124
CELL :9908438430.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో
క్రెడిటార్ ఐ.పి. 2/2023

కూనం అంజమ్మ .... పిటిషనర్
ఏదిరి
గోలి శ్రీనివాసులు@ శ్రీనివాసరావు ఇంకను ఇద్దరు
...రెస్పాండెంట్లు

టూ,
ఆర్.1) గోలి శ్రీనివాసులు @ శ్రీనివాసరావు, తండ్రి సుబ్బారావు, హిందూ, వయస్సు 45 సం॥లు, వ్యాపారము, డోర్ నెంబర్ 25 - 334/1, సుబ్బయ్య తోట, ఈగల్ బిర్యాని పాయింట్ వెనుక, చిలకలూరిపేట టౌన్ మరియు పోస్ట్, చిలకలూరిపేట మండలం, చిలకలూరిపేట జె.సి.జె.సి, పల్నాడు జిల్లా..
ఆర్ 2) బొప్పుడి శ్రీనివాసరావు @ వాసు, తండ్రి రామచంద్రయ్య, హిందూ, వయసు 40సం॥లు, వ్యాపారం, ఎల్లమంద గ్రామం, నరసరావుపేట మండలం, కేరాఫ్ షాపు నం. 49, పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్, చిలకలూరిపేట టౌను, చిలకలూరిపేట మండలం, చిలకలూరిపేట, జె.సి.జె.సి, పల్నాడు జిల్లా.
ఆర్ 3) షేక్ అబ్దుల్ రీమా భర్త శ్రీను బాషా., ముస్లిం., వయస్సు 25 సం॥లు, డోర్ నెంబర్ 1/1197, 4వ లైను., ఎన్టీఆర్ కాలనీ., చిలకలూరిపేట., చిలకలూరిపేట మండలం., చిలకలూరిపేట జె.సి.జె.సి., పల్నాడు జిల్లా,

సదరు పై నెంబరులో పిటిషనర్ ఇందలి రెస్పాండెంట్లు పైన క్రెడిటర్ ఐ.పి. ధాఖలు చేసినారు. సదరు కెడిటర్ ఐ.పీ.లో చూప బడిన రెస్పాండెంట్స్ కాక ఇంకా ఇతరులు ఎవరైనా ఉన్న యెడల పైశ్రీ కోర్టు వారి ఎదుట తేదీ: 07.02.2023 న ఉదయం గం. 10:30 నిమిషములకు పైకోర్టు వారి ఎదుట మీరుగా గానీ, లేక వకీలు ద్వారా గాని హాజరు కాబడి మీకు గల అభ్యంతరములు తెలుపుకో వలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయటమైనది.
వాయిదా తేదీ:07.02.2023 **ఇట్లు**
బి. కోటేశ్వరరావు.,
పిటిషనర్ తరపున అడ్వకేట్.,
చిలకలూరిపేట.,పల్నాడు జిల్లా
సెల్ నెం: 9247108695

తొండపిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని తొండపిలో ఆదివారం ఉచిత నేత్ర, దంత వైద్యశిబిరం నిర్వహించారు. సంగం డెయిరీ పాలకేంద్రం ఆధ్వర్యంలో సత్తెనపల్లిలోని శ్రీపూర్ణ నేత్ర దంత వైద్యశాల సౌజన్యంతో ఆదివారం ఈ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. నేత్ర వైద్యనిపుణులు కొనకంచి రాజేష్, దంత వైద్య నిపుణులు యర్రమాసు శ్రీలత వైద్యసేవలు అందజేశారు. గ్రామంలో 300 మంది కి వైద్య సేవలు అందజేసి మందులు, కళ్ళజోళ్లు అందజేశారు. అనంతరం డాక్టర్లను పాలకేంద్రం సభ్యులు, గ్రామస్తులు సత్కరించారు. సంగం డెయిరీ పాల కేంద్ర ప్రెసిడెంట్ చల్లా సాంబశివరావు, మాజీ ప్రెసి డెంట్ రాయిడి సుబ్బారావు,నాగేశ్వరరావు,శేషయ్య, రమేష్, అమర లింగేశ్వర రావు,ఇబ్రహీం, వాటర్ ప్లాంట్ సైదా పాల్గొన్నారు.

వంద మందికి దుప్పట్లు పంపిణి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

వైఎంసిఎ (యంగ్ మెన్ క్రిస్టియన్ అసోసియేషన్) చిలకలూరిపేటలో చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంస నీయమని ఫాదర్ పి.మరియదాస్ అన్నారు. పట్టణంలో వేలూరు రోడ్డులో ఆదివారం సంచార జీవనం గడిపే గంగిరెద్దుల వారికి దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్య క్రమంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుమారు 100 మందికి దుప్పట్లు పంపిణి చేశారు. వైఎంసిఎ చిలకలూరిపేట శాఖ గౌరవాధ్యక్షులు చుక్కా విన్సంట్ పాల్, అధ్యక్షులు కె. రామమోహన్ రావు, కార్యదర్శి పి.కెనడి. ఎం.ప్రసన్న కుమార్, కె.అనిల్‌కుమార్, ఎ.చిన్నా పాల్గొన్నారు.

సాగరమాత ఆలయంలో మందిరాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

సాగరమాత దేవాలయం ప్రధాన గేటుకు ఇరువైపులా చిన్న మందిరాల నిర్మాణానికి ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ సాగర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా ఆలయంలో దివ్య బలిపూజ చేశారు. అనంతరం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులతో కలిసి తేరు ప్రదక్షిణ నిర్వహించారు. కార్యక్రమంలో బ్రదర్ రాజవరపు అనిల్, ఫాదర్ తంబి అన్నెం, ఆలయ కమిటీ సభ్యులు జక్కారెడ్డి చిన్నపరెడ్డి, దుర్గంపూడి ఇన్నరెడ్డి, మాలపాటి మరియదాసు, బేతంపూడి చందు, విజయ్, కట్ట రాజు, జ్యోషి, శౌరిబాబు, రాధా, రాజేష్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో అసంపూర్తి నిర్మాణాలు

అమరావతి మండలంలో సిపిఎం బృందం పర్యటన

రూ.1.80 లక్షలు సరిపోవన్న లబ్ధిదారులు

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి మండల పరిధిలో జగనన్న కాలనీల్లో మౌలిక వసతులను సిపిఎం బృందం ఆదివారం పరి శీలించింది. నరుకుళ్ళపాడు, ఎన్నిక పాడు, ఎండ్రాయి, చావపాడు, పెద్దమద్దూరు గ్రామాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాల్లోని జగన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు మొదలు కూడా నోచుకోలేదని అన్నారు. నిరుపయోగంగా ఉన్న పెద్ద మద్దూరులోని ప్లాట్లు, నరుకుళ్ళపాడులో అసంపూర్తి నిర్మా ణపు గృహం, నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్న సుమారు 20 ఫ్లాట్లు బేస్ మట్టానికే పరిమితమై ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా కొంతమంది లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. గృహ నిర్మాణాలు ఎందుకు ప్రారంభించడం లేదని లబ్ధి దారులను అడుగగా, ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు బేస్ మెంట్ స్థాయి వరకే సరిపోతున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటి నిర్మా ణానికి రూ.5 లక్షలు కేటాయిం చాలని కోరారు. అంత మొత్తం కేటాయించని పక్షంలో గృహ నిర్మాణాలు చేపట్టలేమని చెప్పారు. లబ్ధిదారుల సమస్యలను తక్ష ణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు ఎన్. వెంకటేశ్వర రాజు తది తరులు పాల్గొన్నారు.

ఎండ్రాయిలో అసంపూర్తి నిర్మాణాలను పరిశీలిస్తున్న నాయకులు

అధ్వానంగా మాచర్ల-చింతల తండా ప్రధాన రహదారి

గుంతలమయం.. ప్రయాణం కష్టం..

ప్రజాశక్తి - విజయపురిసౌత్

చింతల తండా నుంచి మాచర్ల వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సాగర్ నుంచి చింతల తండా, చెంచుకాలనీ, బెల్లంకొండ వారిపాలెం, కొప్పునూరు, అలుగు రాజుపల్లి, కొత్తపల్లి గ్రామాల మీదుగా మాచర్ల వెళ్లే ఈ రహదారిలో గుంతలు అడుగు నుంచి రెండు అడుగుల లోతులో ఉన్నాయి.సాగర్ నుంచి మాచర్ల వెళ్లేందుకు ఈ రహ దారిలోనే ద్విచక్ర వాహనాలు, ఆటో, బస్సులు వెళ్తుంటాయి. రోడ్డు అధ్వానంగా మారడంతో పలుచోట్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఏళ్ళు గడుస్తున్నా రోడ్డుకు మరమ్మతులు చేయక పోవడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారి అస్త వ్యస్తంగా ఉండటంతో గమ్యం చేరేందుకు ఎక్కువ సమయం పడుతోంది. గుంతలమయంగా మారిన ఈ రహదారిలో ప్రయాణమంటేనే వాహన దారులు భయపడి పోతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఇప్పటికైనా ఈ రహదారికి మరమ్మతులు చేపట్టేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి విడదల రజిని

యార్డు చైర్మన్‌గా రాజేంద్ర ప్రసాద్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన చైర్మన్‌గా తోట రాజేంద్ర ప్రసాద్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా వ్యవసాయ మార్క్ యార్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వై ద్య,ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాటా్లడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవసాయంలో వినూత్న, అధునాతన మార్పులు తీసుకొచ్చా రన్నారు. ముందుగా మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీపీ లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

చివరి శ్వాస వరకు పార్టీ కోసమే..

పుట్టినరోజు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. మండలంలోని నందిగామ అడ్డ రోడ్డు వద్ద గజమాలతో వైవి ఆంజ నేయు లుకు టిడిపిశ్రేణులు సాదర స్వాగతం పలికాయి. అడ్డ రోడ్డు నుండి ఎన్టీఆర్ భవన్ వరకు ద్విచక్ర వాహ నాలతో కార్య కర్తలు భారీ ర్యాలీ నిర వ్హించారు. ఎన్టీఆర్ ప్రతి మకు టిడిపి నాయకులతో కలిసి వైవి ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్ ను కుటుంబ సభ్యు లతో కలిసి ఆయన కట్ చేశారు. వైవి ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిగా తన చివరి శ్వాస

వరకు పార్టీ కోసం పని చేస్తానన్నారు. చౌట శ్రీనివాసరావు, భీమినేని వందనా దేవి, జిల్లా నాయకులు ఆళ్ల సాంబయ్య, బత్తుల నాగేశ్వరరావు, మండలం,పట్టణ పార్టీ అధ్య క్షులు కటకం అమర వెంకటకృష్ణ తదితరులు పాల్గొ న్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

వైవి ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా ముప్పాళ్లలో తురకపాలెం సర్పంచ్ ఎం.చంద్రశేఖర్, జి. నరేంద్ర,సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.

చిత్రలేఖనం.. అందమైన కళా స్రవంతి

విజేతలకు బహుమతి ప్రదానం చేసిన మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక లయోల హైస్కూల్‌లో బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినుకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలబాలికల చిత్రలేఖన పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నవంబరులో జరిగిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీవిద్యార్థులకు బహుమతులు ప్రకటించారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ మేరకు ట్రస్ట్ అధ్యక్షులు బెజవాడ వెంకట నాగేశ్వరరావు తెలిపారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కళా సౌందర్య ప్రమాణాలను పాటిస్తూ భావాలను ఆలోచనలను వ్యక్తపంచడమే చిత్రలేఖనం ముఖ్య ఉద్దేశ్యమని, భారతీయ చిత్రకళ ప్రాచీన నాగరికతకు,ప్రస్తుత కాలానికి మధ్యగల వైరుధ్యాన్ని ప్రతిబింబించే ఒక అందమైన కళా స్రవంతిగా వర్ణించారు. రాష్ట్ర స్థాయి చిత్రకళ పోటీలలో సీనియర్ విభాగంలో మొదటి స్థానం బి.హేమకేష్ (నంద్యాల), ద్వితీయ స్థానం పి మంజునాథ్ (నంద్యాల), తృతీయ స్థానం టి. లక్ష్మీ కావ్య (నారాయణ హై స్కూల్ వినుకొండ) కేఎల్వి వర్షిత (కన్సోలేషన్ ప్రైస్ గుడ్ షెఫర్డ్ స్కూల్ వినుకొండ),రెండవ కన్సోలేషన్ బి భవిష్య (నిర్మల ఇంగ్లీష్ మీడియం స్కూల్ వినుకొండ) సాధించినట్లు తెలిపారు జూనియర్ విభాగములో ప్రథమ బహుమతి విజయవాడకు చెందిన కెఎన్ వి ఎం.రోహిత (పూర్ణ డ్రాయింగ్ స్కూల్) ద్వితీయ బహుమతి జి .శివాంజనేయులు (కారంపూడి)తతీయ బహుమతి పి అజయ్ (జిహెచ్‌ఎస్, కరీంనగర్) కన్సోలేషన్ ప్రైజులు యశశ్రీ(తెనాలి)భావన కీర్తి (గీతం హైస్కూల్ వినుకొండ) బహుమతులు అందుకున్నారు. ట్రస్ట్ అధ్యక్షులు బి.వి. నాగేశ్వరరావు,కాకతీయ సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బెజవాడ వెంకట్రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

స్థానిక నివాసులతో మాట్లాడుతున్న దొంతిరెడ్డి వెంకటరెడ్డి

అప్పులతోనే ఇళ్ల నిర్మాణం..

- రూ. 5 లక్షలు కేటాయించాలని విన్నపాలు
- జగనన్న కాలనీలు పరిశీలించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్న కాలనీలకు సౌకర్యాలు కల్పించి వెంటనే ఇళు పూర్తిచేసే విధంగా కృషి చేయాలని, ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. ఆదివారం వట్టిచెరుకూరు మండలం, ఇంజనంపాడు, పుల్లడిగుంట వద్ద ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన జగనన్న కాలనీలలోని ప్లాట్‌లను సిపియం నాయకుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇంజనంపాడు వద్ద బేస్ మట్టం వరకు మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. పుల్లడిగుంట వద్ద పుల్లడిగుంట, కొర్నెపాడు తదితర గ్రామాలకు కేటాయించిన స్థలంలో 50శాతం వరకూ పూర్తి అయ్యాయన్నారు. ఆర్థిక స్థోమత ఉన్నవారు, ఇంకొందరు అప్పు తెచ్చి, ఇళ్ళు నిర్మించుకుంటున్నారన్నారు. లబ్దిదారుల నెలవారీ సంపాదన వడ్డీలకే సరిపోతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1,80,000లు బేస్ మట్టం వరకు మాత్రమే సరిపోతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి నిర్మాణానికి కనీసం రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు. వీటితో పాటు జగనన్న కాలనీలకు రోడ్లు, డ్రైనేజి, మంచి నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపియం నాయకులు బి.లక్ష్మణరావు, వై.కష్ణకాంత్, అఖిల్, రాజేష్ పాల్గొన్నారు.

మెల్లంపూడి ఎస్సీ కాలనీవాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని మెల్లంపూడి ఎస్సీ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని మెల్లంపూడి ఎస్సీ కాలనీలో సంక్షేమ పథకాలపై సిపిఎం బృందం సర్వే నిర్వహించింది. పలు సంక్షేమ పథకాలు అమలు తీరుపై కాలనీవాసులను సిపిఎం నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు కోత విధించేందుకు అనేక నిబంధనలు పెట్టిందని, దీనివలన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదని ఆయన విమర్శించారు. 1000 చదరపు అడుగుల పైబడి నివాస స్థలంలో ఇల్లు వేసుకొని పేదలు ఉంటే, సంక్షేమ పథకాలు వర్తించవని అధికారులు చెప్పడం అన్యాయమన్నారు. అదేవిధంగా 200 యూనిట్లు పైబడి విద్యుత్ వాడకం వాడారని, ఫోర్ వీలర్ వాహనం ఉందని సంక్షేమ పథకాలలో భాగమైన పింఛన్లు, తెల్ల రేషన్ కార్డులు రద్దు చేస్తామని గ్రామ సచివాలయ అధికారులు చెప్పడం వలన పేదలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే కొర్రీలు పెట్టకుండా సంక్షేమ పథకాలను పేదలకు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎస్సీ కాలనీలలో సరైన మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచి పూర్తిగా డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, కురగంటి ప్రభాకర్, చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చివరి భూములకు సాగు నీరందించాలి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు మండలంలోని మాచవరం ఛానల్ పరిధిలోని చివరి సాగు భూములకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ డిమాండ్ చేశారు. ఆదివారం పొన్నూరు మండలంలోని మాచవరం ఛానల్ కాలువను రైతు సంఘం బృందం పర్యటించారు. ఈ సందర్భంగా సాగు రైతులు మాట్లాడుతూ మాచవరం ఛానల్ పరిధిలో నిడుబ్రోలు, వట్టిముక్కల, మాచవరం, బాపట్ల జిల్లాలోని పిట్టలవారి పాలెం, నాగరాజుపాలెం పరిధిలో గల భూములకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. గత 20 ఏళ్ల నుంచి ఈ మాచవరం ఛానల్ పరిధిలోనే భూములన్నిటికీ చాలి చాలని నీటితో ఇంజన్లోతో పంటలు పండిస్తున్నామని

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

తెలిపారు. కొన్ని సందర్భాల్లో ఆ నీరు కూడా అందక పంటలు ఎండిపోతున్నాయని వాపోతున్నారు. డీజల్ రేటు విపరీతంగా పెరగటం, పంటలు సక్రమంగా పండక, పండిని పంటలుకు రేటు లేక సాగు రైతులు అప్పుల పాలౌవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోక వైపు గ్రామల చెరువులుకు మంచి నీరు రాక తాగునీటి ఎద్దడీ తీవ్రంగా ఉందన్నారు. ఈ పరిస్థితులను అదికమించుటకు బలహీనంగా ఉన్న కాలువ కట్టలను, కాలవలో పూడికను తీయకపోవడం, విపరీతంగా పెరిగిన తూటకాడను తొలిగించడం వంటి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అదేవిధంగా మంచి నీటి చెరువులు కూడా నీరు అందించాలని కోరారు. ఈ పరిస్థితిని ప్రభుత్వాలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న సమస్యను పరిష్కరించలేదని రైతులు రైతు సంఘం బృందం దగ్గర వాపోయారు. ఈ సమస్యను జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు , కలెక్టర్లకు తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండలం రైతు సంఘం నాయకులు కొండేపి కోటేశ్వరరావు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నక్క నాగ పార్వతి, నీటి సంఘాల మాజీ అధ్యక్షుడు వేజెండ్ల చంద్రశేఖర రావు,ఆరె శివయ్య,ఆరె గోపి, దావీదు , కాకుమాను పొట్టియ్య, ఉప్పు రెడ్డి సాంబశివరావు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు

చైతన్యను అభినందిస్తున్న సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

పరిశోధనలపై విద్యార్థులు దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు: భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని టెక్నాలజీ రంగంలో ఇంజినీరింగ్ విద్యార్థులు విజయాలు సాధించే దిశగా పరిశోధనలు చేయాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కళాశాలలో ఆదివారం 'ఆటోమేషన్ ఇన్ మాన్యుఫ్యాక్చరింగ్-టుమారో అండ్ బియాండ్' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. కాంస్కోప్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, వెర్నా(గోవా)కి చెందిన ఇన్నోవేటర్, ఆటోమేషన్ ఎక్స్‌పర్ట్, ప్రిన్సిపాల్ సాఫ్ట్‌వేర్ టెస్ట్ ఇంజినీరింగ్ చైతన్య పూళ్లపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని, మారుతున్న కాలానుగుణంగా భవిష్యత్‌లో రాబోయే సాంకేతిక యంత్రాల తయారీ, వాటి ప్రాముఖ్యతల విధానాన్ని తెలిపి, ఇండస్ట్రియల్ రంగంలో ఐఓటి విద్యార్థుల ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు కోర్సు ముగిసే సమయానికి చేసే ఇంటర్న్‌షిప్‌లో వారికి ఆ రంగంలో అనుభవజ్ఞులైన నిష్ణాతులతో ఏర్పడే పరిచయం ఉన్న ఉద్యోగ అవకాశం అందుకోవటానికి మార్గమని పేర్కొన్నారు. రానున్న కాలంలో కోర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని, వాటికి అనుగుణంగా విద్యార్థులు సిద్ధం కావాలని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ తెలిపారు. కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థి చైతన్య నేడు సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నత స్థానంలో పదవీ బాధ్యతలు నిర్వహించటం అభినందనీయమని కళాశాల ట్రెజర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర చేతుల మీదుగా చైతన్యనను సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, విభాగాధిపతులు డాక్టర్ రంగబాబు, డాక్టర్ కె.చంద్రశేఖర్, డాక్టర్ నాగమల్లేశ్వరరావు, డాక్టర్ కె.స్వర్ణశ్రీ పాల్గొన్నారు.

ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణలో రైతు సంఘం నాయకులు

26న ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తెనాలి

ఏపి రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు ఈనెల 26న గుంటూరులో నిర్వహించే ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు ములకా శివసాంబిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ర్యాలీ పోస్టర్‌ను రూరల్ గ్రామం జగ్గడిగుంటపాలెంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రైతు సంఘాల డిమాండ్ మేరకు రద్దు చేసిందని, అయితే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్న స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలుకు మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతుల రుణమాఫీ చేయాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించటాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పంటల భీమా అమలు చేయాలని, 60 ఏళ్లు నిండిన ప్రతి రైతుకు రూ.5వేల పించన్ చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 48వేల మంది రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరిచుకోవాలన్నారు. ఆయా డిమాండ్లతో చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ములకీ శివకుమారి, కరేటి వెంకటరమణ, తాటి వెంకటేశ్వర్లు, డి.మల్లిఖార్జునరావు, డి.సూర్యనారాయణ, ఎన్.నాగేశ్వరరావు, కె.సాంబశివరావు, కె.పున్నారావు పాల్గొన్నారు

సుమధుర గానంలో గాయకులు

అలరించిన సూర్య చంద్రులు సంగీత విభావరి

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన సాహితీ సాంస్కృతిక సంస్థ స్వరలయ వేదిక ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి నిర్వహించిన సంగీత విభావరి ప్రేక్షకులను ఆద్యంతం అలరించింది. సంస్థ వ్యవస్థాపకులు లక్కరాజు సాయి మాట్లాడుతూ సినీ వినీలాకాశంలో ఎన్టీఆర్, ఏఎన్ఆర్ సూర్యచంద్రుల వంటి వారని, వారి నటనకు, వారి పాటలకు ఎంతో మంది అభిమానులున్నారన్నారు. వారిని స్మరించేందుకు సూర్యచంద్రులు పేరిట సంగీత విభావరి నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో గాయకులు రసూల్‌బాబు, వాసిరెడ్డి శ్రీనివాస్, సుధారాణి, విష్ణుప్రియ గానం చేశారు. వాయిద్య సహకారాన్ని వినోర్, రమణ, వెంకట్, బ్రూస్‌లీ అందించారు. కార్యక్రమంలో పలువురు సంగీత ప్రియులు, కళాకారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ బయ్యా శ్రీనివాసరావు

ఇఎన్‌టి సమస్యలపై నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-గుంటూరు

వృద్ధాప్యంలో చెవి, ముక్కు, గొంతు సమస్యలు అధికమవుతూ ఉంటాయని, వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని సీనియర్ ఇఎన్‌టి వైద్యులు డాక్టర్ బయ్యా శ్రీనిసరావు అన్నారు. ఆదివారం అరండల్‌పేట అవగాహన కార్యాలయంలో టి.నాపరెడ్డి అధ్యక్షతన చెవి, ముక్కు, గొంతు సమస్యలపై ఆరోగ్య సభ నిర్వహించారు. ఈ సభలో డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వినికిడి లోపాలు, చెవిలో హోరు, తలతిరగటం, ముక్కువెంట రక్తం కారటం, గొంతులో మార్పు లాంటివి సాధారణ ఇఎన్‌టి సమస్యలుగా చెప్పుకోవచ్చన్నారు. చెవిలో గుబిలి గడ్డకట్టడం, వినికిడి సంబంధించిన చెవి నరాలు దెబ్బతినటం, మధ్య చెవిలో వినికిడి యంత్రాంగం దెబ్బతినటం, లోపలి చెవిలో లోపాలు ఏర్పడటం, కొన్ని గొంతు వ్యాధులు వినికిడి లోపానికి కారణమౌతాయని చెప్పారు. వినికిడి లోపం ఉన్నప్పుడు వెంటనే ఇఎన్‌టి వైద్యనిపుణుల్ని సంప్రదించాలన్నారు. వాక్స్ వంటివి చెవిలో పేరుకుంటే ఇఎన్‌టి సర్జన్ తొలగిస్తారని, చెవిపొరకు కన్నం పడితే, దానికి సర్జరీ చేయాల్సి ఉంటుందన్నారు. ముక్కుకి తెలియకుండా దెబ్బతగలటం, ముక్కుని గట్టిగా చీదటం, ముక్కు లోకి వేలు పోనిచ్చి తిప్పటం లాంటి వాటివల్లే కాకుండా, కొన్ని ఇన్‌ఫెక్షన్లు కూడా ముక్కువెంట రక్తం కారటానికి కారణాలు అవుతాయన్నారు. సైనోసైటస్ ఉన్న వాళ్లలో, ముక్కులో కేన్సర్ గడ్డలు వచ్చినా, రక్తం కారుతున్నా, వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. వేడి చేసిందని సరిపెట్టుకోవద్దని సూచించారు. స్వరపేటికలోకి ఇన్‌ఫెక్షన్ వచ్చి, వాపు కలగటం వల్ల గొంతు బొంగురుపోవటం, మాట్లాడలేకపోవటం జరుగుతుందన్నారు. గొంతులో మార్పు వస్తే డాక్టర్‌ని సంప్రదించాలన్నారు. చలిలో తిరగటం, వర్షంలో తడవటం, దుమ్ములో తిరగటం చేయకూడదన్నారు. ఈ సందర్భంగా అవగాహన సభ్యులు డాక్టర్ శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఘనశ్యామాచార్యులు, సాయిరాం ప్రసంగించారు.

ఒంగోలు జాతి ఎడ్ల పందేలు ప్రారంభం

ప్రజాశక్తి - నరసరావుపేట

అంతరించిపోతున్న ఒంగోలు జాతి పశువుల పెంపకానికి రైతులు ముందుకు రావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మెమోరియల్ జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవానికి పోటీల నిర్వాహకులైన ఎమ్మెల్యేతోపాటు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంగోలు జాతి పశువులు తెలుగు జాతికే గర్వకారణమన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ, పశుపోషణకు పెరిగిన ఖర్చుల నేపథ్యంలో ఒంగోలు జాతి పశువుల పోషణకు రైతులు వెనకడుగు వేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో తమ ప్రభుత్వం రాయితీ ఇస్తోందన్నారు. ఇదిలా ఉండగా మొదటిరోజు పాలపళ్ల విభాగంలో వివిధ జిల్లాల నుండి 28 ఎడ్ల జతలు పోటీలో పాల్గొన్నాయి. ఎన్టీఆర్ జిల్లా వల్లభనేని మోహన్‌రావు ఎడ్ల జత 4800 అడుగులు లాగి మొదటి స్థానం సాధించగా, రెండవ స్థానంలో నరసరావుపేట మండలం ఇక్కుర్రుకు చెందిన మాదనబోయిన పోతురాజు యాదవ్ ఎడ్ల 4331 అడుగులతో రెండోస్థానంలో నాదెండ్లకు చెందిన నల్లమోతు వేణుగోపాలరావు ఎడ్ల జత 4200 అడుగులతో మూడో స్థానంలో నిలిచాయి. పోటీల్లో పాల్గొన్న అన్ని జతల జయమానులనూ కన్సోలేషన్ బహుమతులతో సత్కరించారు.

బండను లాగుతున్న ఎడ్ల జత

పట్టణ పోలీస్ స్టేషన్‌కు జూలకంటి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి అతని సహ చరులు ఆదివారం మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్లో కండిషన్ బెయిల్ పై సంతకాలు చేసేందుకు వెళ్లారు. ఆయన రాక సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. స్టేషన్‌కు సమీపంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు గుమ్మి కూడకుండా చర్యలు తీసుకున్నారు. అనుచరులతో పాటు వచ్చిన బ్రహ్మ రెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లకు వెళ్లి సంతకాలు చేసి తిరిగి వెళ్ళిపోయారు. కాగా, గత నెల 16వ తేదీన మాచర్ల పట్టణంలో జరిగిన టిడిపి వైసిపి ఘర్షణలో ఇరువర్గాలపై పలు కేసులు నమోదైన విషయం తెలిసిందే. టిడిపి వర్గానికి చెందిన నాయకుల ఇల్లు, కార్లు కార్యాలయం దహనమైంది. టిడిపి వారిపై నమోదైన కేసుల్లో బ్రహ్మారెడ్డికి మరి కొంతమంది అతను అనుచరులకు కండిషన్ బెయిల్ మంజూరైంది. బెయిల్ నిబంధనల మేరకు గత మూడు ఆదివారాల నుండి మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంతకాలు పెట్టి వెళుతున్నారు.

రోటరీ జిల్లా గవర్నర్‌కు సత్కారం

ప్రజాశక్తి-వినుకొండ

రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ రోటరీ జిల్లా 31 50 గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి అధికారిక పర్యటన పురస్కరించుకొని కొత్తపేట లోని గీతాంజలి స్కూల్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ సమావేశం ఆది వారం జరిగింది. సమావేశానికి క్లబ్ అధ్యక్షులు ఆలా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రోటరీ జిల్లా 3150 గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా, రోటరీ జిల్లా 3150 అసిస్టెంట్ గవర్నర్ రమేష్ బాబులు పాల్గొని మాట్లాడారు. పల్స్ పోలియో నిర్మూలనలో రోటరీ భాగస్వామ్యంతో పాటు రోటరీ లో చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను గురించి వివరించారు. ముఖ్యంగా కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను సమగ్రమైన పరీక్షల ద్వారా మొదటి దశలు అని గుర్తిస్తే చికిత్స ద్వారా నయం చేసి కుటుంబాలలో ఆనందం పంచవచ్చని అందుకు ప్రపంచవ్యాప్తంగా రోటరీ చేస్తున్న కృషి వివరించారు. అసిస్టెంట్ గవర్నర్‌ను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి గన్నమనేని నారాయణ రావు, ముత్తినేని గిరిబాబు, చిరుమామిళ్ల కోటేశ్వంరావు, గుత్తా గురునాథం, బత్తుల శ్రీనివాసరావు తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కౌలు రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - ముప్పాళ్ల

మండలంలోని బొల్లవరంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు బొక్కా శేషయ్య కుటుంబానికి సత్తైనపల్లి జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు ఆసరాగా నిలిచారు. శేషయ్య ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. కౌలు రైతు కుటుంబానికి రూ.5 వేల నగదు అందజేశారు. బొల్లవరం జనసేన అధ్యక్షుడు కోటా శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు శిరిగిరి పవన్ కుమార్ 50 కిలోల బియ్యం అందించారు.

మాట్లాడుతున్న డాక్టర్ చెరుకూరి ఫణికుమార్

ప్రథమ చికిత్సతో ప్రాణాపాయం నుండి కాపాడొచ్చు

ప్రజాశక్తి-నరసరావుపేట

ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని కోటప్పకొండలోని సెడప్ ట్రైనింగ్ సెంటర్లో బెల్లంకొండ, అమరావతి, అచ్చంపేట, రెంటచింతల, నది పరి వాహక ప్రాంతాల గ్రామ వాలంటీర్లు, ఆశా వర్కర్ల కు రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ద్వారా ప్రథమ చికిత్స అందించే విధానంపై శిక్షణ ఇచ్చింది. నరసరావుపేట చెరుకూరి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ చెరుకూరి ఫణి కుమార్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. రోగి అస్వస్థతకు గురయ్యాక అందించే ప్రథమ చికిత్స అత్యవసర పరి స్థితుల్లో ప్రాణాపాయం నుండి కాపాడవచ్చని సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారికి, అగ్నిప్రమాదాలు కు గురైన వారికి, వైద్యశాలకు తరలించేలోగా అందజేయాల్సిన చికిత్స గురించి వివరించారు. గుండెపోటుకు గురైన వారికి సి.పి.ఆర్ ఏ విధంగా చేయాలో, గుండె పోటు లక్షణాలు,వాటి నివారణకు అందించాల్సిన ప్రథమ చికిత్స గురించి ప్రముఖ గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ శిరీష వివరించారు. అదే విధంగా ప్రమాదాలలో గాయపడిన వారిని తరలించే విధానం, గాయాలకు కట్టు కట్టే విధానం గురించి, అందించాల్సి ప్రథమ చికిత్స పై రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ పి. వెంకటేశ్వరరావు వివరించారు. పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా చైర్మన్ కొండవీడు ఈ.ఎన్.టి హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణలో నేర్చు కున్న అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రథమ చికిత్స సమర్థవంతంగా అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు కె.వి శివ ప్రసాద్, మస్తాన్ వలి, కోఆర్డినేటర్లు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

చిచ్చు పెట్టొద్దు .. ప్రజలు ఛీత్కరించుకుంటారు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

ప్రజాశక్తి-అమరావతి

ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై చీప్ ట్రిక్స్ తో విమర్శలు చేస్తే ప్రజలే సమాధానం చెబుతారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అమరావతి రెండో సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే శంకరరావు పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి మూడేళ్లలో తమ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. తమ ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న మద్దతును జీర్ణించుకోలేక కొందరు చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం లో జరిగిన అభివద్ధికి తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివద్ధికి తేడాను ప్రజలు ఇప్పటికే గమనించారన్నారు. అందుకే విపక్షాలు జీర్ణించుకోలేక తమపై చౌకబారు రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎవరో ఒక వ్యక్తి కోసం పని చేయదని ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే నేరుగా తననే సంప్రదించొచ్చని చెప్పారు. కొంతమంది వ్యక్తులు కావాలనే కుట్రలు చేస్తున్నారని వారికి తమ పనితీరుతోనే సమాధానం చెబుతామన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నిమ్మా విజయ సాగర్ బాబు, పాలపర్తి రాజేశ్వరి, ఈడుపుగంటి కరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

గారపాడులో 'మాటామంతి'

ప్రజాశక్తి-పెదకూరపాడు

మహిళల రక్షణను వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండల తెలుగు మహిళ నేతలు అన్నారు.ఆదివారం పెదకూరపాడు మండలంలోని గారపాడులో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళల రక్షణను గాలికి వదిలేసిందన్నారు. మహిళలకు హక్కులు ఈ ప్రభుత్వం హరిస్తుందన్నారు.షేక్ ముంతాజ్, కృష్ణకుమారి, ఈశ్వరి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

'యువగళాన్ని అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారు'

ప్రజాశక్తి-వినుకొండ

ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి అండగా నిలి చేందుకు జనవరి 27న కుప్పం నుండి ప్రారంభం కానున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు కొన్ని దుష్టశక్తులు ప్రయత్నిస్తున్నాయని, ఈ యాత్రను అడ్డుకుంటే ప్రజలు తిరగబడి వైసిపిని రాష్ట్రం నుండి తరిమికొట్టడం ఖాయమని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. యువగళం పాదయాత్ర జయ ప్రదం కావాలని కోరుతూ వినుకొండ నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం వినుకొండ నుండి మదమంచిపాటి వీరాంజనేయ స్వామి దేవాలయం వరకు చేపట్టిన పాద యాత్ర విజయవంతంగా ముగిసింది. గురజాల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, కోడెల శివరామ్, జి.కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ ముస్లిం మైనారిటీలపై రోజురోజుకు దాడులు పెరిగాయని విమర్శించారు. యువతకు ఉద్యోగ ఉపాధి లేకుండా తీరని అన్యాయం చేయడమే కాక ఎస్సీ,ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ నిధులు స్వాహా చేశారన్నారు. రాష్ట్రాన్ని ఆరు లక్షల కోట్ల అప్పుల పాలు చేసిన సిఎం అవినీతి అక్రమాలతో లక్షల కోట్లు కూడగట్టుకున్నారని ఆరోపించారు. వినుకొండలో స్థానిక ఎమ్మెల్యే అక్రమాలు పెరిగిపోయాయని, ఇసుక, రేషన్, మద్యం మాఫియా అవినీతి సంపాదనలో జిల్లాలోనే బొల్లా ముంద ంజలో ఉన్నారని ఆరోపించారు. మొదట ఎన్ఎస్పి కాలనీలోని లలితాంబిక సోమే శ్వరం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో లోకేష్ పాద యాత్ర జయప్రదం కావాలని పూజలు చేసిన జీ.వీ ఆంజనేయులు అనంతరం పాదయాత్రగా స్థానిక శివయ్య స్తూపం సెంటర్కు చేరుకొని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వినుకొండలో టిడిపి నిర్వహించిన యాత్రలో మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు తదితరులు

రొంపిచర్లలో లెనిన్‌కు నివాళి

ప్రజాశక్తి -రొంపిచర్ల : స్థానిక బిసి కాలనీలో గల భగత్ సింగ్ భవనంలో లెనిన్ 99వ వర్ధంతి వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. లెనిన్ చిత్రపటానికి భగత్ సింగ్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెనిన్ ఆలోచనలు ప్రపంచానికి అవసరమని అన్నారు. పెట్టుబడిదారుల తమ లాభాల కోసం వివిధ దేశాల మధ్య విద్వేషాలు రగిలించి యుద్ధ సామాగ్రి అమ్ముకుంటూ లాభాలు గడిస్తున్నారని అన్నారు. వారి ఎత్తుగడలను గమనించి ప్రపంచ ప్రజలు, కార్మికులు ఐక్యంగా ఉద్యమించి సమసమాజం సాధించటమే లెనిన్ మహాశయునికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భగత్ సింగ్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు ఎస్.రామకృష్ణం రాజు, శేషంరాజు,మస్తాన్ వలి, వెంకటసుబ్బరాజు, శంకరరావు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి -మంగళగిరి

శ్రీలక్ష్మీ నరసింహస్వామివార్ల దేవస్థానం గాలిగోపురం వద్ద శ్రీపేద ఆనాధల మాత సేవాసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. .ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు లింగినేని శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షులు సాధారబోయిన నాగేశ్వరావు ప్రధానకార్యదర్శి చెన్నూబోయిన వెంకట నరసయ్య, కార్యదర్శి పేరం పూర్ణచంద్రరావు, యన్నం శివనాగేశ్వరావు, ఎస్. శ్రీనివాసరావు, జె. వెంకటేష్, జె.రోహిత్, టి.నాగరాజు,ఎస్.వి శివమ్మ, ఎస్ .కృష్ణ, ఎం.సత్యనారాయణ, పి. శివతదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతురావు

విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పోలేరమ్మగుడి వద్ద పట్టణ పద్మశాలియ బహుత్తమ సంఘం కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నగరానికి చెందిన బిటెక్ విద్యార్థి జంజనం అనుదీప్‌కు రూ. 50 వేల ఆర్థిక సాయం అందించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు హాజరై విద్యార్థికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామర్ల కుబేరస్వామి, సంఘం నాయకులు చింతక్రింది కనకయ్య, గంజి రవీంద్రనాథ్, తాటిపాముల లక్ష్మీపెరుమాళ్, జంజనం బిక్షారావు పాల్గొన్నారు.

జిఎస్‌టిపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో జిఎస్‌టి పై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిధులుగా శ్రీ కోట శ్రీధర్ , అసిస్టెంట్ కమీషనర్ అఫ్ ఎస్ జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ కోట శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. జిఎస్‌టి చట్టంలో వచ్చిన నూతన మార్పులు మీద ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పట్టణానికి చెందిన ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ మద్ది నిఖిల్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మంగళగిరి మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ సంకా బాలాజీ గుప్త , వీసం వెంకటేశ్వర రావు, మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు జే మణి, ఎం శివ శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడటమే అనంత్‌కు నివాళి

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ పని చేయడమే అనంత్‌కు అర్పించే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు చెప్పారు. తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్‌లో ఆదివారం శంకరాపు అనంత్ సంస్మరణ సభను సీనియర్ జర్నలిస్టు ఉన్నం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా విద్యుత్ ఛార్జీల భారాలు ప్రజలపై మోపుతున్న తరుణంలో ఎలక్ట్రీషియన్ అనంత్ విద్యుత్ షాక్‌తో మృతి చెందడం బాధాకరమని అన్నారు. మతోన్మాదం జడలు విప్పి కరాళ నృత్యం చేస్తున్న నేటి తరుణంలో అనంత్ లాంటి కార్యకర్త లేకపోవడం ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని తెలిపారు. బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇటీవల పెద్దఎత్తున నిర్వహించిన పాటల పోటీల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనడం చూస్తే, అనంత్ లాంటి కార్యకర్తల కృషి గుర్తుకొస్తుందని చెప్పారు. ప్రజాసంఘాల కార్యకర్తలు పెద్దఎత్తున కదిలి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లడంతో అనంత్‌కు అర్పించే నివాళని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై విధిస్తున్న భారాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాలని కోరారు. ఈ సభలో సిపిఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కొలనుకొండ మాజీ సర్పంచ్ కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, టిడిపి సీనియర్ నాయకులు జె. సాంబశివరావు, ప్రజాశక్తి సహసంపాదకులు కె.గడ్డన్న, సిపిఎం పట్టణ నాయకులు కె.కరుణాకర్‌రావు, ఎస్.ముత్యాలరావు, ప్రజానాట్యమండలి నాయకులు ఆర్‌వి రాఘవయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎన్. నాగేశ్వరరావు, ఐద్వా నాయకులు కె.ఉషారాణి, పి.గిరిజ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

గరటయ్యను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

బుర్రకథ కళాకారుడు గరటయ్యకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రముఖ గాయకుడు, బుర్రకథ కళాకారుడు జల్లి గరటయ్యను ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవ కమిటీ సత్కరించింది. స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఎన్టీఆర్ నటించిన చాణక్య చంద్రగుప్త చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. కళాకారుల సత్కారాల్లో భాగంగా గరటయ్యను సత్కరించారు. కార్యక్రమంలో కేసన హనుమంతరావు, కేసన పిచ్చయ్య, కె.బెన్హర్, పి.ఆదిశేషు, జి.వేమయ్య, పినపాటి రవికుమార్,పి.పోతురాజు, అయినాల మల్లేశ్వరరావు, డి.భవాని, ఎం.రాఘవరావు, కొండముది రమేష్ పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి : టిడిపి

ప్రజాశక్తి - తాడేపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఈ నెల 27 నుండి నారా లోకేశ్ కుప్పం నుండి ప్రారంభించనున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి డి.సుందరరావు యాదవ్ కోరారు. ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదయాత్రకు పట్టణ బిసి సెల్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ శ్రీనివాసరావు, డి.సుబ్బారావు చెప్పారు. సమావేశంలో కె.సాయిచంద్, సింహాచలం, ఎల్.సూర్యం పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న బాబు ఆర్ వడ్లమూడి

వాకర్స్ క్లబ్‌కు రూ.50వేలు విరాళం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వాకర్స్ క్లబ్‌కు రూ.50వేల చెక్కును బాబు ఆర్ వడ్లమూడి విరాళంగా అందించారు. ఆదివారం పట్టణంలోని వాకర్స్ క్లబ్ సమావేశం స్థానిక కవిరాజా పార్కులోని విజికె భనవ్‌లో క్లబ్ అద్యక్షులు గుత్తా వెంకటరత్న అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పోస్టల్ సూపరింటెండెంట్ కొల్లూరు రమేష్ పాల్గొని వాకర్స్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉత్తమ మేల్ వాకర్‌గా సూరపనేని రాంప్రసాద్, ఉత్తమ మహిళా వాకర్‌గా దాసరి వసుమతి, ఉత్తమ యోగా సాధకులుగా వంగల జగదీశ్వరిని ఎంపిక చేసి క్లబ్ తరపున సత్కరించారు. అలాగే విశిష్ట అతిధులుగా పాల్గొన్న డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి, కొల్లూరు రమేష్‌లను కూడా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పి.దక్షిణామూర్తి, కార్యదర్శి కె.రవిబాబు, కాకుమాను రామ్మోహనరావు, అబ్బయ్య, రత్తయ్య, వెంకటేశ్వరరావు, ఆనందయ్య, అశోక్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యం

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి భారతి ప్రవీణ్ పవర్

ప్రజాశక్తి- మంగళగిరి

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవర్ అన్నారు. ఆదివారం సాయంత్రం మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎగువ దిగువ సన్నిధిలను సందర్శించారు. అనంతరం మంత్రి భారతి విలేకరులతో మాట్లాడుతూ మంగళగిరిలో నిర్మించిన ఎయిమ్స్ ఆసుపత్రిని రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. వైద్య సేవలను మెరుగుపరుస్తామని అన్నారు. ఆసుపత్రిలో ప్రాంతీయ భాష కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయని, త్వరలో వాటికి పరిష్కారం చూపుతామన్నారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు ఇస్తుందని తెలిపారు. అనంతరం మంగళగిరి పట్టణంలోని చిల్లపల్లి నాగేశ్వరావు కళ్యాణ మండపంలో గుంటూరు పార్లమెంట్ ప్రవాస యోజన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాతూరి నాగభూషణం, పి ప్రసాద్, జె శ్రీనివాసరావు, ఏ నాగేంద్రం, జే రాము, ఏ శివ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు, ఇన్‌సెట్‌లో శ్రీనివాసరావు (ఫైల్)

సిపిఎం కార్యకర్త కఠారి శ్రీనివాసరావు మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్‌కు చెందిన సిపిఎం కార్యకర్త కఠారి శ్రీనివాసరావు(60) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మొదటి నుండి శ్రీనివాసరావు తాడేపల్లి 1వ వార్డు బోసు బొమ్మసెంటర్ ఏరియాలో సిపిఎం, ప్రజాసంఘాల్లో చురుగ్గా పని చేశారు. కష్టపడే తత్వం కలిగిన శ్రీనివాసరావు ఈ ప్రాంతంలో సైకిల్ షాపు పెట్టి కుటుంబాన్ని పోషించుకుంటూ అంచెలంచెలుగా పైకి ఎదిగారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. రెండు రోజుల క్రితమే ఆసుపత్రినుంచి ఇంటికి వచ్చిన శ్రీనివాసరావు ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు మృతి చెందారు. శ్రీనివాసరావు మృతికి పట్టణ సిపిఎం సీనయర్ నాయకులు జొన్నా శివశంకరరావు, రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ఎస్. ముత్యాలరావు, మాజీ కౌన్సిలర్ ఓలేటి రాము, రియల్ ఎస్టేట్ కంభం సుబ్బారావు, చింతాశ్రీరాము, సుందరయ్య సాంస్కృతిక సేవా సంఘం కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి, గంజి శ్రీనివాసరావు, బి. రామారావు, జి. అంజిరెడ్డి, సిపిఎం నాయకులు పి.లక్ష్మినారాయణ, ఎండి బాబ్జి, ఎండి అబ్రాజ్, వైసిపి నాయకులు యు.కల్యాణకుమార్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నివాళులర్పిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

సాంబయ్య, శేషగిరిరావుకు నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో ఆదివారం కట్టేపోగు సాంబయ్య, కట్టేపోగు శేషగిరిరావుల 3వ వర్ధంతి సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. వారి స్ఫూర్తిని, ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాజధాని డివిజన్ అధ్యక్షులు కే ప్రకాష్ రావు, గ్రామ నాయకులు కుంపటి వీరయ్య, ఎం సిరిబాబు పాల్గొన్నారు.

మహిళా న్యాయవాది జయలక్ష్మి మృతి

ప్రజాశక్తి-తెనాలి

బెల్లంకొండ జయలక్ష్మి(ఫైల్)

ప్రముఖ మహిళా న్యాయవాది బెల్లంకొండ జయలక్ష్మి(53) శనివారం రాత్రి మృతి చెందారు. తెనాలి బార్ అసోసియేషన్ సభ్యురాలిగా ఉన్న ఆమె సీనియర్ న్యాయవాది ఎస్,రామారావు వద్ద జూనియర్‌గా పనిచేస్తున్నారు. ఆమె భర్త బెల్లంకొండ వెంకట్ సినీ, టివి, రంగస్థల కళాకారుడు. చిత్రలేఖనం ఉపాధ్యాయులుగా కూడా పని చేశారు. ఆమెకు ఇరువురు కుమార్తెలున్నారు. కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలపారు. ఆమె మృతదేహాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వేణుగోపాలరావు, ఎస్.రామారావు, ప్రముఖ బాలసాహితీవేత్తలు షేక్ అబ్దుల్ హకీంజాని, అలపర్తి వెంకటసుబ్బారావు, పలువురు న్యాయవాదులు సందర్శించి నివాళులర్పించారు.

సమావేశంలో నాయకులు

సేవ, అభ్యుదయ భావాల వ్యాప్తికి పల్నాడు విజ్ఞాన కేంద్రం

- భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ గద్దె చలమయ్య
- కేంద్రం నిర్వహణకు 15 మందితో కమిటీ
- కన్వీనింగ్ కమిటీ కన్వీనర్‌గా మస్తాన్‌వలి

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కోటప్పకొండ రోడ్డులో నూతనంగా నిర్మించనున్న పల్నాడు విజ్ఞాన కేంద్రాన్ని ప్రజాసేవ, అభ్యుదయ భావాల ప్రచార వేదికగా అభివృద్ధి చేయాలని భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ గద్దె చలమయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు పలువురు ప్రముఖులతో విజ్ఞాన కేంద్ర ప్రాంగణంలో కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు అధ్యక్షత సమావేశం ఆదివారం నిర్వహించారు. చలమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం తరహాలో కార్యకలాపాలు చేపట్టాలని చెబుతూ ఆ కేంద్రం అనుభవాలను వివరించారు. ప్రస్తుతం అనేక వైవిధ్యమైన పరిస్థితులు తలెత్తుతున్నాయని, అభ్యుదయ భావాలను ప్రచారానికి, ప్రజా సేవా కార్యక్రమాల నిర్వహణకు వాలంటీర్లు, దాతలు అనేక మంది ముందుకు వస్తారని చెప్పారు. వారందర్నీ ఒక వేదికపైకి తేవాలని చెప్పారు. ఈ సందర్భంగా 15 మందితో విజ్ఞాన కేంద్రం నిర్వహణ కమిటీని, కన్వీనర్‌గా షేక్ మస్తాన్‌వలిని ఎన్నుకున్నారు. సభ్యులుగా కామినేని రామారావు, బండారుపల్లి నాగేశ్వరరావు, కందుల వెంకయ్య, ఎ.భాగేశ్వరీదేవి, ఆర్టీసీ మస్తాన్‌రావు, బి.సలీం, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి వెంకట్‌రెడ్డి, కె.హనుమయ్య, కాసు జోగిరెడ్డి, బత్తుల వెంకటేష్, ఆలీబాష, మాజీ కౌన్సిలర్ మోహన్, నడింపల్లి వెంకటేశ్వర్లు, అనుముల లక్ష్మీశ్వరరెడ్డి ఎన్నికయ్యారు. సమావేశంలో శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి డి.శివకుమారి, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, సిఐటియు పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్, అధ్యక్షులు ఈవూరి మస్తాన్‌రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు వై.గోపాలరావు, జి.రవిబాబు, పి.మస్తాన్‌వలి, ఏవీకే దుర్గారావు, టి,పెద్దిరాజు, డి.సుబ్బారావు పాల్గొన్నారు.

ఆస్పత్రికి తీసుకెళ్తే రూ.5 వేలిస్తాం

నిబంధనలు పాటించని వాహనదార్లపై తగిన చర్యలు తీసుకుంటామని రవాణశాఖ జిల్లా డిప్యూటీ కమిషనర్ షేక్ కరీం అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్న ప్రైవేటు ట్రావెల్స్‌పై దాడులు చేసి 177 కేసులు నమోదు చేశామని చెప్పారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలను వివరించారు.

- క్షతగాత్రులను తరలించే వారికి ప్రోత్సాహకాలు
- ప్రమాదాల నివారణకు చర్యలు
- రేపటి వరకు రహదారి భద్రతా వారోత్సవాలు
- ప్రజాశక్తితో రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ షేక్ కరీం

ప్రైవేటు బస్సులు పాటించాల్సిన నిబంధనలు?

ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలను ఆర్టీసీ బస్టాండ్ పరిధికి రెండు కిలోమీటర్ల అవతల నిలపాలి. ఆర్టీసీ ఛార్జీలనే ప్రామాణికంగా తీసుకొని ప్రయాణికులను ఎక్కించుకోవాలి. సరుకు రవాణా చేయకూడదు. ప్యాసింజర్ల రికార్డులు నిర్వహించాలి. ప్రథమ చికిత్స కిట్టు ఉండాలి. ఈ నిబంధనలు పాటించని వారిపై ఇటీవల దాడులు చేసి కేసులు నమోదు చేశాం.

గతేడాది ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరిగాయి?

2022లో జిల్లాలో 1071 ప్రమాదాలు జరిగి 398 మంది మృతి చెందారు. గాయపడిన వారిని తక్షణం ఆస్పత్రికి తరలిస్తే పారితోషికంగా రూ.5 వేలు అందచేస్తాం. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినా పోలీసులు, కోర్టు నుంచి ఇబ్బందులేమీ ఉండవు. ప్రాణాలు కాపాడటమే ధ్యేయంగా పనిచేయాలని ప్రభుత్వం చట్టం చేసింది. ఈ అంశాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలి.

పన్నుల రూపంలో వచ్చిన ఆదాయం ఎంత?

జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.164.55 కోట్లు ఆదాయం వచ్చింది. త్రైమాసిక పన్ను రూపంలో రూ.14.20 కోట్లు, జీవితకాల పన్ను రూపంలో రూ.104.20 కోట్లు, అపరాధ పన్ను రూపంలో రూ.12.63 కోట్లు, ఫీజు రూపంలో రూ.2.76 కోట్లు, సర్వీస్ ఛార్జి రూపంలో రూ.8.81 కోట్లు వసూలు చేశాం.

వాహనదారులపై నిర్వహించిన తనిఖీలు?

ఏప్రిల్ నుండి డిసెంబరు వరకు జిల్లాలో 9 మంది మోటార్ వాహన తనిఖీ అధికారులు మోటార్ వాహన చట్టం ఉల్లంఘించినందుకు కాను 14671 కేసులు నమోదు చేసి రూ. 8 కోట్ల అపరాధ రుసుం వసూలు చేశారు. రహదారి భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన వాహన డ్రైవర్లపై 18759 కేసులు నమోదు చేశాం. సరుకు రవాణా వాహనాల్లో మనుషుల్ని అధికంగా ఎక్కిచ్చినందుకు 72 కేసులు నమోదు చేశాం. అతివేగంగా వాహనాన్ని నడిపినందుకుగాను 12,400 కేసులు, మద్యం తాగి వాహనాలు నడిపినందుకు 75 కేసులు నమోదు చేశాం. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాన్ని నడిపినందుకుగాను 2969 కేసులు, రిఫ్లెక్టర్లు లేకుండా వాహనం నడుపునందుకుగాను 1799 కేసులు, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడుపుతున్నందుకు 366 కేసులు, కారులో సీటు బెల్టు లేనందుకు 292 కేసులు, అధిక బరువు తీసుకు వెళుతున్న వాహనాలపై 631 కేసులు, సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలు మీద 124, రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్నందుకు 21, అన్ని రకముల కేసులు కలిపి 18,759 కేసులు నమోదు చేశాం.

పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు?

వాహనదారులందరూ రహదారి భద్రత నిబంధనలు విధిగా పాటించాలి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారులో ప్రయాణించే వారందరూ సీట్ బెల్ట్ ధరించాలి. ద్విచక్ర వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణించకూడదు. వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించరాదు. మద్యం సేవించి వాహనం నడపరాదు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపకూడదు. ఈ విషయాన్ని ముఖ్యంగా యువత గుర్తుంచుకోవాలి.

జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు?

ఈనెల జనవరి 18 నుండి 24వ తేదీ వరకు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు చేపట్టాం. ఇందులో భాగంగా వాహనదార్లకు వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

సైన్స్ సంబరాల్లో గణపరం జెడ్‌పికి ప్రథమస్థానం

ప్రజాశక్తి నాదెండ్ల

బహుమతులు అందుకుంటున్న గణపవరం జెడ్‌పి విద్యార్థులు

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కడపలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో గణపవరం విద్యార్థులు ప్రతిభ చూపారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో నాదెండ్ల మండలంలోని గణపవరం జెడ్‌పి పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థులు నాగయశ్వంత్, సాత్విక, కార్తీక్‌రెడ్డిని, వారిని ప్రోత్సహించిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు శుభాకాంక్షలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కుసుమకుమారి

పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కుసుమకుమారి

ప్రజాశక్తి-గుంటూరు

కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎన్.కుసుమకుమారి డిమాండ్ చేశారు. బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా సహాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం పాతపెన్షన్ విధానం కాకుండా, జిపిఎస్ పేరుతో ఉద్యోగులను మోసం చేయాలని చూస్తోందని, పాత పెన్షన్ విధానం తప్ప, మరే ఇతర పెన్షన్‌నూ అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఎ బకాయిలను చెల్లించి ప్రస్తుతం ఇవ్వాల్సిన మూడు డిఎలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ చిన్నచిన్న కారణాలతో ఉపాధ్యాయుల్ని సస్పెండ్ చేయటం భావ్యం కాదని, ముందు షోకాజు నోటీసులిచ్చి వివరణ కోరాలని అన్నారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.శ్రీనివాసరావు, జిల్లా సహాధ్యక్షులు ఎఎల్ శివపార్వతి, కోశాధికారి ఎమ్‌డి.గయాసుద్దౌలా, సిపిఎస్ కన్వీనర్ సిహెచ్.ఆదినారాయణ, ఎమ్‌డి.షకీలాబేగం, సాంబశివరావు, సాయికృష్ణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.గురుబ్రహ్మం, ధనరాజ్‌రావు, కె.రంగారావు, బి.ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎ.శ్రీను, కామాక్షి పాల్గొన్నారు.

సహజ రంగుల్లో కొత్తూరు టై అండ్ డై

- తయారీ, మార్కెటింగ్‌కు ప్రోత్సాహం
- సిసిఎపి కార్యదర్శి రంజన

ప్రజాశక్తి- విజయపూరిసౌత్

వస్త్రాలను పరిశీలిస్తున్న రంజన, ఇతర బృంద సభ్యులు

కొత్తూరు కేంద్రంగా సహజ రంగుల్లో టై అండ్ డై వస్త్రాల తయారీ మార్కెంటింగ్‌కు తమ సంస్థ కృషి చేస్తుందని క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ (సిసిఎపి) విభాగం కార్యదర్శి ఎస్.రంజన హామీనిచ్చారు. రాష్ట్రంలో టై అండ్ డై వస్త్రాలు రూపొందుతున్న ఒకే ఒక కేంద్రమైన కొత్తూరు వస్త్రకారుల నివాసాలను, వివిధ విభాగాల హస్తకళాకారుల పని విధానాన్ని రంజనతోపాటు మరో నలుగురు మహిళలు సందర్శించి పలు డ్రెస్ మెటీరియల్‌ను వ్యక్తిగతంగా కొనుగోలు చేశారు. వరల్డ్ క్రాఫ్ట్ కౌన్సిల్‌కు అనుబంధంగా, క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పనిచేస్తోందని, ఈ ప్రతిష్టాత్మక సంస్థను మహాత్మాగాంధీ అనుచరురాలు, మద్రాస్ స్టేట్ ఎన్నికల్లో పోటీ చేసిన తొలి మహిళ, తొలి కన్నడ మూకీ చిత్ర నటి, రచయిత్రి, కమలాదేవి ఛటోపాధ్యాయ్ (1903-1988) స్థాపించారని రంజన తెలిపారు. ప్రస్తుతం రూపొందిస్తున్న వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం, ప్రతిష్టాత్మక ప్రదర్శనల్లో ఇక్కడి వస్త్రాలను ప్రదర్శించడం తదితర ప్రోత్సాహక కార్యక్రమాలను అమలు చేస్తామని చెప్పారు. యాంఫీ థియేటర్, ఆచార్య నాగార్జునుడు స్థాపించిన చారిత్రక విశ్వవిద్యాలయం, నాగార్జునకొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఎత్తిపోతల తదితర పర్యాటక స్థలాలున్న కొత్తూరు చుట్టూ రక్షిత అటవీ ప్రాంతం ఉండడం విశేషమని అన్నారు. ఔషధ విలువలున్న ఇక్కడి మొక్కల వేర్లు, బెరడు, ఆకులు, పూల నుంచి సహజమైన రంగులతో టై అండ్ డై వస్త్రాలు తయారు చేసేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, ఈ వనరులను వినియోగించుకుని అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న సహజ రంగుల టై అండ్ డై వస్త్రాల తయారీకి సిసిఎపి కృషి చేస్తుందని అన్నారు. బృందంలో పి.నళిని, సౌభాగ్యలక్ష్మి, సుధ, పద్మ సుంకర ఉన్నారు.